# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 347 పేజీలు - 6 బుధవారం 06 నవంబర్ 2024

## 'పవన్ కల్యాణ్ కాపులకు పెద్దన్న కావొచ్చు.. మాకు కాదు'

**తొలి అక్షరం/విజయవాడ:నవంబర్ 05 :** ఏపీలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, హోంమంత్రిగా అనిత పూర్తిగా విఫలమయ్యారంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పవన్ కల్యాణ్ నోటి నుంచి ఆ తరహా వ్యాఖ్యలు రావడం దురదృష్టకరమంటూనే, మాదిగ మహిళ అనితను అవమానించినట్లే కదా అంటూ మండిపడ్డారు. ఈ విషయాన్ని తాము దృష్టిలో పెట్టుకుంటామని పవన్‌ను హెచ్చరించారు మంద కృష్ణ మాదిగ.ఈరోజు(మంగళవారం) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో భేటీ అనంతరం మంద కృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడారు.



## నేటి నుండి సమగ్ర కుటుంబ సర్వే..!!

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 05 :** రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి సమగ్ర కుటుంబ సర్వే(కులగణన) చేపట్టనుంది. ప్రతి ఇంటికి వెళ్లి దాదాపు 75 ప్రశ్నలతో ప్రభుత్వ సిబ్బంది సర్వే చేయనున్నారు. కుటుంబ యజమాని, సభ్యుల వివరాలు, ఫోన్ నంబర్లు, వారు చేసే పని, తీసుకున్న రుణాలు, ఆస్తులు వంటి వివరాలను నమోదు చేస్తారని సమాచారం. ఈ నెలాఖరులోగా సర్వే పూర్తి చేయాలని సర్కార్ భావిస్తోంది. సర్వే పూర్తయిన ఇంటికి స్టిక్కర్ వేసేలా ఏర్పాట్లు చేసింది.

## కులగణన ద్వారా

# అన్ని కులాలకు న్యాయం

- నష్టపోతున్న కులాలకు ప్రాతినిధ్యం దక్కుతుంది
- కులగణన అవసరాన్ని పార్లమెంట్‌లోనే ప్రస్తావించా..
- కులగణనపేరు చెప్పగానే దేశ విభజనపేరుతో విమర్శలు
- కులగణన పేరు చెబితేనే ప్రధాని మోడీ విమర్శలు
- దేశానికి ఆదర్శంగా నిలవబోతున్న తెలంగాణ కులగణన
- హైదరాబాద్ సదస్సులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ వ్యాఖ్యలు





**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 05 :** కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంటులో విపక్షనేత రాహుల్ అన్నారు. కులాల వారీగా జనాభా లెక్కిస్తే తరాలుగా నష్టపోతున్న వారికి తగిన ప్రాతినిధ్యం దొరుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కులగణన గురించి ప్రస్తావించగానే దేశాన్ని విభజించేస్తున్నామని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను తిప్పి కొట్టారు. తెలంగాణలో కులగణన దేశానికి ఆదర్శంగా నిలవబోతున్నదని రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ కేంద్రంలో కులగణనకు సంబంధించి పౌరహక్కులు, మేధావులతో నిర్వహించిన సభలో రాహుల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, మేధావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. దేశసంపద సమానంగా పంచాలంటే..దేశం మొత్తం కులగణన సర్వే చాలా కీలకం అన్నారు. కులగణన సర్వే ఎందుకు కీలకమో వివరించారు. దేశంలో కుల వివక్ష కొనసాగుతుందని.. కులం విషయంలో ఓ విజన్ తో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని మతాలపై మన విజన్ తో వెళ్లడం తప్పనిసరి అన్నారు. దేశాన్ని విభజించే కుట్ర చేస్తున్నానని ప్రధాని మోదీ అంటున్నారు.. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడం అవుతుందా అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. కుల గణన సర్వే ద్వారా కులాల లెక్క తెల్చవచ్చు.. దేశవ్యాప్తంగా కులగణనపై పార్లమెంట్ చర్చపెట్టింది తానేనని రాహుల్ గాంధీ అన్నారు. భారతదేశంలో కులవ్యవస్థ చాల బలంగా ఉందని అన్నారు. ఇది కాదనలేని వాస్తవమని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ అనేది కనిపించదని చెప్పారు. కులగణన ద్వారా ఏళ్లుగా నష్టపోతున్న వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. కుల వ్యవస్థ అన్ని రంగాల్లో ఉందని.. రాజకీయ, న్యాయ వ్యవస్థలోనూ అది బలంగా పాతుకుపోయిందని చెప్పుకొచ్చారు. వివరాలు 2లో

## అప్పుడే రాహుల్ రాష్ట్రంలో అడుగు పెట్టాలి: బండి సంజయ్



**తొలి అక్షరం/రాజన్న సిరిసిల్ల జిల్లా:నవంబర్ 5:** తెలం గాణలో రాహుల్ గాంధీ పర్యటనపై కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదో చెప్పాకే తెలంగాణలో అడుగు పెట్టాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ ఎన్నో హామీలు ఇచ్చారన్న సంజయ్.. వాటిపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత కూడా ఆయనపై ఉందన్నారు. మంగళవారం సిరిసిల్లా జిల్లా రుద్రంగిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు బండి సంజయ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో సెంట్రల్ లైబ్రరీకి, యూనివర్సిటీకి వెళ్లి మరీ యువతకు వివరాలు 2లో

## ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి

- కాంగ్రెస్ ప్రభుత్వంతో అన్ని వర్గాల్లోనూ ఆందోళన
- ఆటో డ్రైవర్ల మహాధర్నాలో కేటీఆర్ విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 5:** మార్పు, మార్పు అనుకుంటూ అందరి కొంపలు ముంచుకున్నారు.ఈ కాంగ్రెసోళ్లు అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆటో డ్రైవర్లు కూడా ఆత్మహత్య చేసుకునే దుస్థితి వచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని తీసుకొచ్చింది. దాదాపు ఆరున్నర లక్షల మంది ఆటోడ్రైవర్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరా పార్క్ వద్ద ఆటో డ్రైవర్ల మహా ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఎన్నడూ అనుకోలే దన్నారు. గత పదేళ్లలో కేసీఆర్ హయాంలో అభి వృద్ధి ఫలాలు అనుభవించామని రోజుకు దాదా పు రూ. 2 వేలు సంపాదించే పరిస్థితి ఉండేదని ఆటో డ్రైవర్లు చెప్పారు. ఇప్పుడు రూ. 200 నుం చి రూ. 300 కూడా సంపాదించలేని పరిస్థితి వచ్చిందని ఆటో డ్రైవర్లు ఆవేదన చెందుతున్నారు. వివరాలు 2లో




## వరంగల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- విజన్ 2025 పేరుతో మాస్టర్ ప్లాన్ రూపకల్పన
- మంత్రిపొంగులేటి కీలక ప్రకటన

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),5:** మౌలిక వసతుల అభివృద్ధితో పాటు, ఆధునిక టెక్నా లజీని కూడా జోడించి వరంగల్ నగరాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దను న్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ నగర అబి. వృద్ధి కోసం కీలక ప్రకటన చేశారు. విజన్ -2025 పేరుతో మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేసుకున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రణాళికలో భాగంగా, వరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం పనులు యుద్ధ ప్రాతిపదికన త్వరలో ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఇటీవల వరంగల్ పర్యటనలో ఉన్న మంత్రి, నగర అభివృద్ధిపై చాలా కీలక నిర్ణయాలు తీసుకుంటామని ప్రకటించారు. వరంగల్‌ను తెలంగాణ రెండవ రాజధానిగా అభివృద్ధి చేయాలని మా లక్ష్యం. మన నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటాం, అని మంత్రి చెప్పారు. మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం, నగర అభివృద్ధికి సంబంధించిన పనులు త్వరలో ప్రారంభమవుతాయని, మొదటి ప్రాధాన్యతగా విమానాశ్రయ నిర్మాణానికి శ్రీకారం చుడతామని ప్రకటించారు. ఈ ప్రకటనతో వరంగల్ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. వరంగల్ ప్రజలకు మంత్రి కొండా వివరాలు 2లో

## హుస్సేన్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది...



వివరాలు 2లో

## ఆహారకల్తీని ఉపేక్షించబోం

- ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు
- ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

## 25 నుంచి పార్లమెంట్ సమావేశాలు

- కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,నవంబర్ 5:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నవంబర్ 25 నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం వివరాలు వెల్లడించారు. ఈ సెషన్‌లో భాగంగా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. సంవిధాన్ సదన్ (పార్లమెంట్ పాత భవనం) సెంట్రల్ హాల్ ఇందుకు వేదికకానుంది. ప్రస్తుతం మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలపై అన్ని పార్టీలు దృష్టి సారించాయి. నవంబర్ 23న ఫలితాలు వెల్లడికానున్నాయి. ఆ తర్వాతే ఈ సెషన్ ప్రారంభంకానుంది. ఈ సమావేశాల్లోనే కేంద్రం వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టనుందని తెలుస్తోంది. గత సెషన్‌లోనే కేంద్రం ఈ బిల్లును తీసుకువచ్చింది. అయితే విపక్షాలు దీనిపై తీవ్ర నిరసన వ్యక్తంచేయడంతో కేంద్రం ఒక్క అడుగు వెనక్కివేసి..దానిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపింది.



## కుటుంబ సర్వే నుంచి టీచర్లను మినహాయించండి

- విద్యాహక్కుచట్టానికి వ్యతిరేకంగా ప్రభుత్వ నిర్ణయం
- సిఎం రేవంత్‌కు ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ

2లో

# ఇందిరాపార్క్ వద్ద భారీగా ఆటో డ్రైవర్లు మహా ధర్నా!!



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 05 :** మహాలక్ష్మి పథకం వల్ల నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకొని 10(పది) లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వా లని డిమాండ్! మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో డ్రైవర్లు నష్టపోయినందుకు నెలకు 15 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వానికి అల్టిమేటం నగరంలో కొత్తగా 20,000 ఆటోలకు పర్మిట్లు ఇచ్చి, మీటర్ చార్జీలు కూడా పెంచాలని ఆటో డ్రైవర్ల డిమాండ్ ఆటోడ్రైవర్లకు మద్దతుగా మహాధర్నాలో పాల్గొననున్న కేటీఆర్.

## ఆటో బోల్తా:తప్పిన ప్రాణాపాయం

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 05 :** సిద్దిపేట జిల్లాలో ఘోర ప్రమాదం తప్పింది. ఆటో అదుపుతప్పి బోల్తా పడటంతో 10 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. ఈ సంఘటన దుబ్బాక శివారులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విద్యార్థులను తీసుకొని స్కూల్‌కు వెళ్తుండగా దుబ్బాక శివారులోకి ఆటో రాగానే అదుపుతప్పి బోల్తా పడింది. గమనించిన స్థానికులు వెంటనే క్షతగాత్రులను దుబ్బాక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

## ఇంటర్ పరీక్ష ఫీజుల తేదీ ప్రకటన

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 05 :** ఇంటర్ ఎగ్జామ్ ఫీజు తేదీలు షెడ్యూల్ వచ్చింది. ఈ నెల 6వ తేదీ నుంచి 26వ తేదీ వరకు విద్యార్థులు ఫీజు చెల్లించాలి. రూ. 100 ఆలస్య రుసుంతో నవంబర్ 27 నుంచి డిసెంబర్ 4వ తేదీ వరకు చెల్లించొచ్చు. రూ. 500 ఆలస్య రుసుంతో డిసెంబర్ 5 నుంచి 11 వరకు, రూ. 1000 ఆలస్య రుసుంతో డిసెంబర్ 12 నుంచి 18 వరకు, రూ. 2 వేల ఆలస్య రుసుంతో డిసెంబర్ 19 నుంచి 27 వరకు చెల్లించే అవకాశం కల్పించారు. ఫస్టియర్ జనరల్ కోర్సులకు రూ. 520, వొకేషనల్ కోర్సులకు రూ. 750, సెకండియర్ జనరల్ ఆర్ట్స్ కోర్సులకు రూ. 520, సైన్స్, వొకేషనల్ కోర్సులకు రూ. 750గా ఫీజు నిర్ధారించారు.

## దాశరథిని స్మరించుకున్న కెసిఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 05 :** నా తెలంగాణ కోటి రతనాల వీణ అని నినదించిన తెలంగాణ కవి రచయిత దాశరథి కృష్ణమాచార్య వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వారి సేవలను స్మరించుకున్నారు. తెలంగాణా రాష్ట్ర ఏ ర్పాటు కోసం సాగిన ఉద్యమంలో దాశరథి అందించిన పోరాట స్ఫూర్తి ఇమిడివుందన్నారు. దాశరథి కృషిని గుర్తించిన నాటి బీఆర్ఎస్ వారి స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించటానికి పలు కార్యక్రమాలు చేపట్టిందని కేసీఆర్ గుర్తుచేశారు.

## హుస్సేన్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది...



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 05 :** మహాత్మా జ్యోతిరావు పూలే (MJPTBCW) రెసిడెన్షియల్ స్కూల్స్ (బాలురు) నిర్మల్ లో 9 వ తరగతి చదువుతున్న అయాన్ హుస్సేన్ ఈరోజు తెల్లవారుజామున ఫిట్స్ కారణంగా చనిపోవడం చాలా బాధాకరమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ (మండలం) లోలం (గ్రామం) చెందిన విద్యార్థి ప్రతిరోజులాగే ఈరోజు తెల్లవారుజామున నిద్రలేచిన తర్వాత గ్రౌండ్‌కి వెళ్లిన కాసేపటికే తనకు వణుకు పుడుతుందని పీఈటీకి సమాచారం అందించగా,వెంటనే మెడికల్ రూం లో కి తీసుకొని వెళ్ళే లోగా అతనికి ఫిట్స్ రావడం జరిగిందని స్కూల్ సిబ్బంది చెప్పారు. వెంటనే నిర్మల్‌లోని ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడని తెలిసిందన్నారు. అయాన్ హుస్సేన్ మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ సంతాపాన్ని వ్యక్తి చేస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాల పై నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. అయాన్ హుస్సేన్ కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఎక్స్ గ్రెషియా తో పాటు, కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.విద్యార్థులు ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అనారోగ్యం ఉంటే తల్లిదండ్రులకు సరైన సమాచారం అందించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

# కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం

(మొదటి పేజీ తరువాయి)

కుల వ్యవస్థ అనేది కొంత మంది ఆత్మ విశ్వాసం దెబ్బతీస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల యువత సైతం ముందుకు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని రాహుల్ గాంధీ చెప్పారు. తెలంగాణలో జరిగే కులగణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. కులగణనలో ఏ ప్రశ్నలు అడగాలనేది అధికారులు నిర్ణయించకూడదని, సామాన్యులే నిర్ణయించాలని చెప్పారు. కులవివక్ష, కులవ్యవస్థ ఉన్నప్పుడు అసమానతలు కూడా ఎక్కువగా ఉంటాయన్నారు. దేశంలో కుల వ్యవస్థ, కుల వివక్ష ఉందని అంగీకరిద్దాం. నేను దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నానని ఆరోపణలు చేస్తున్నారు. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడమా? కులగణన ద్వారా దళితులు, ఓబీసీలు, మహిళల సంఖ్యపై స్పష్టత వస్తుంది. కులగణన తర్వాత ఎవరి దగ్గర ఎంత ఆర్థిక వనరులున్నాయో తెలుసుకుందాం. కులగణన చేస్తామని పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పాను. రిజర్వేషన్ల పరిమితిని తీసేస్తాం అని రాహుల్ గాంధీ అన్నారు. బుధవారం నుంచి కులగణన ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ప్రాథమిక పాఠశాలలకు సర్కార్ ఒంటిపూట బడులను ప్రకటించింది. దేశవ్యాప్తగా ఇప్పటికీ అన్ని రంగాల్లో కుల వివక్ష ఉందన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించడానికి కులగణన అవసరం అన్నారు. ఏ వ్యవస్థలో ఎంత మంది ఓబీసీలు ఉన్నారో తెలియాల్సిఉందన్నారు. కులగణనతో అభివృద్ధి , రాజకీయ స్థితిగతులు మారుతాయని రాహుల్ గాంధీ స్పష్టంచేశారు. తాను దేశవ్యాప్తంగా పర్యటించినప్పుడు దాదాపుగా అన్ని రాష్ట్రాల్లో కుల వివక్ష ఉందని తాను గుర్తించానని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ కనిపించదన్నారు. కుల వివక్ష కారణంగా ఇతర కులాల వారు అవకాశాలు కోల్పోతున్నారని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి రాగానే యాభై శాతం రిజర్వేషన్లను ఎత్తి వేస్తామని కులగణన ద్వారా సమానంగా అందరికీ అవకాశాలు కల్పించాల్సి ఉందన్నారు. ఈ విషయంలో తాను అందరికీ అవకాశం కల్పిస్తానన్నారు. దేశంలోని అన్ని వ్యవస్థల్లో కుల వివక్ష ఉందన్నారు. రాజకీయ న్యాయవ్యవస్థల్లో ఉందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దేశంలోని పారిశ్రామికవేత్తల్లో ఎస్సీ, ఎస్టీ, గిరిజన కమ్యూనిటీలకు ప్రాతినిధ్యం తక్కువగా ఉందని ప్రతిభ ఉన్నప్పటికీ వారికి పాలనా వ్యవస్థలో భాగస్వాములయ్యే అవకాశం రావడం లేదన్నారు. అందువల్లే తాము కులగణన చేపట్టామని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు చేపడుతున్న కులగణన అంటే అది కేవలం కులాల లెక్కలు కాదు. ప్రభుత్వ విధానాల రూపకల్పనకు పునాది అని రాహుల్ గాంధీ స్పష్టంచేశారు. మేము దేశాన్ని చీల్చాలని ప్రయత్నం చేస్తున్నాం అంటున్నారని...దేశంలో సంపదను ఎవరి వాటా వారికి ఇవ్వడం దేశాన్ని చీల్చడమా అని రాహుల్ ప్రశ్నించారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రశ్నలు తయారు చేయాలని రాహుల్ సూచించారు. కులగణన చేసినంత మాత్రాన సరిపోదు. వివిధ కులాల మధ్య సంపద పంపిణీ ఎలా ఉందో అధ్యయనం చేయాలి. అదేవిధంగా బ్యూరోక్రసీ, జ్యుడిషియరీ, మీడియాలో ఓబీసీలు, దళితులు, కార్మికుల భాగస్వామ్యం ఎంతుందో కూడా తెలుసుకోవాల్సి ఉందన్నారు. అందుకే కులగణన చేపట్టామన్నారు. కులగణన విషయంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉంటుందని ఈ విషయంలో తాను తెలంగాణ నాయకత్వాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. రాహుల్ గాంధీ కార్యక్రమానికి ప్రముఖులైన ఆహ్వానితుల్ని మాత్రం సమావేశంలోకి ఆహ్వానించారు. ఈ సమగ్ర కుటుంబ సర్వే ఎవరు చేస్తారు, ఎలా చేస్తారు అనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. స్కూలు టైమింగ్స్ పూర్తయ్యాక ఉపాధ్యాయులు రోజుకు 5 నుంచి 7 ఇళ్లల్లో సమగ్ర సర్వే చేయనున్నారు.

# ఆటో డ్రైవర్లూ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి

(మొదటి పేజీ తరువాయి)

గతేడాది రాహుల్ గాంధీ వచ్చి ఆటో ఎక్కి ఆటో డ్రైవర్ల సమస్యలు తీరుస్తానని రంగుల కల చూపించారు. నెలకు వెయ్యి రూపాయలు ఇస్తామన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. మనం మంచి కార్యక్రమాలకు వ్యతిరేకం కాదు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నారు. వాటిని ఇవ్వాలని కోరుతున్నాం. కానీ గత 11 నెలల్లో వీళ్లు చెప్పిన దానికి చేసిన దానికి ఎంత తేడా ఉందో?ఏం మార్పు వచ్చిందో ఒక్కసారి ఆలోచించాలని ఆటో అన్నలను కోరుతున్నాని కేటీఆర్ పేర్కొన్నారు. రైతులు, నేత కార్మికులు, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు ఈ ప్రభుత్వం వచ్చాక ప్రారంభ మయ్యాయి.ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఎప్పుడూ అనుకొలేదన్నారు. శాసన సభలో ఆత్మహత్యలు చేసుకున్న వారి పేర్లతో సహా మేము చెప్పాం. వాళ్ల కుటుంబాలను కూడా ఆదుకోలేదు. ఉచిత బస్సు ప్రయాణానికి మేము వ్యతిరేకం కాదు. కానీ మీరు ఆటో డ్రైవర్లకు ఇస్తా అన్న నెలకు వెయ్యితో పాటు రూ. 5 వేలు నెలకు ఇవ్వాలని కోరుతున్నా. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును వచ్చే శాసనసభ సమావేశాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాలి. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌ను ఆటో డ్రైవర్లు కావాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఈ డిమాండ్‌ను నేరవేర్చాలి. మా ప్రభుత్వం తెచ్చిన ఇన్సూరెన్స్‌ను తీసివేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. అది సరికాదు. కేంద్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇబ్బంది పెట్టేలా చట్టం చేసింది. అది కూడా రద్దు చేయాలి. గతంలో కాంగ్రెస్ పార్టీ మీకు చాలా హామీలు ఇచ్చి?మీ నోట్లో మట్టి కొట్టింది. రాహుల్ గాంధీ చెప్పిన తియ్యని, కమ్మని మాటలు గుర్తు చేసుకోవాల్సిన అవసరముంది అని కేటీఆర్ పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లు ఇక్కడకు ఎక్కువ మంది రాకుండా పోలీసులు ప్రయత్నం చేశారు. దయచేసి పోలీసులు అలా చేయవద్దు. ఎందుకంటే మిమ్మల్ని మీతోనే కొట్టించే పరిస్థితి తీసుకువచ్చారు. పోలీసులు డ్యూటీలు చేయండి. కానీ పేద వాళ్ల పట్ల దయతో ఉండండి. సెక్యూరిటీ లేకుండా బయటకు వెళితే రేవంత్ రెడ్డిని తన్నే పరిస్థితి ఉంది. అందుకే ఆయనకు భయం పట్టుకుంది. నల్గొండలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్న కాంగ్రెస్ పార్టీ సభలో కాంగ్రెస్ నాయకుడే మనం బయటకు వెళితే తన్నే పరిస్థితి ఉందని చెప్పాడు. మనం ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేదని చెప్పాడు. రేవంత్ రెడ్డికి పోలీసుల మీద కూడా నమ్మకం లేక సెక్యూరిటీలో నుంచి బెటాలియన్ పోలీసులను తీసేశారు. నిరుద్యోగులు, రైతులు, వృద్ధులు, మహిళలు అందరినీ కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్ని కేసులు పెట్టినా, జైల్లో పెట్టినా సరే ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల కోసం పోరాడతాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని మనం కోరుతున్నాం. కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి పోరాటం చేయాల్సిన అవసరముంది. మీ తరఫున శాసనసభలోనూ మేము పోరాటం చేస్తాం. మీడియా కూడా భయపడకుండా పోరాటం చేసే వాళ్ల సమస్యలకు మద్దతుగా నిలవాలని కోరుతున్నానని కేటీఆర్ తెలిపారు.

## వరంగల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

సురేఖ తీపి కబురు అందించారు. వరంగల్ ప్రజల చిరకాలవాంఛ అయిన మామునూరు ఎయిర్ పోర్టు కల సాకారం కానుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ప్రయాణికుల సర్వీసులతో పాటు కార్గో సర్వీసులు అందించే దిశగా ఎయిర్ పోర్ట్ ను అభివృద్ధి చేసే దిశగా సీఎంతో చర్చిస్తానన్నారు మంత్రి సురేఖ. అత్యుత్తమ నగరంగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని మంత్రి పునరుద్ఘా టించారు. జిడబ్ల్యుఎంసి మాస్టర్ ఎ÷-లాన్ అమలుకు ప్రత్యేక అధికారి నియమించాలని ఎంఎయుడి ముఖ్య కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు.

## అప్పుడే రాహుల్ రాష్ట్రంలో అడుగు పెట్టాలి: బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ గాంధీ హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. మహిళలు, రైతులతో పాటు అన్ని వర్గాల వారికీ ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చారన్నారు. ఇక్కడ ఆరు గ్యారంటీలు, ఇచ్చిన హామీలేవీ అమలు చేయకుండానే మహారాష్ట్ర ఎన్నికల్లో తెలంగాణాలో అన్నీ చేసినట్టు కాంగ్రెస్ పార్టీ చెప్పుకుంటోందని మండిపడ్డారు. ఏ గ్యారంటీలు అమలు చేశారో ముందు చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర డబ్బంతా తీసుకెళ్లి మహారాష్ట్రలో యాడ్స్ ఇస్తోందని ఆరోపించారు బండి సంజయ్. గతంలో కేసీఆర్ కూడా ఇక్కడి రైతులను ఎండబెట్టి పంజాబ్ రైతులకు ఇక్కడి డబ్బులిచ్చాడని విమర్శలు గుప్పించారు. 'స్వయానా వ్యవసాయశ్శాఖ మంత్రే ఇంకా 22 లక్షల మందికి రుణమాఫీ కాలేదని చెప్పారు. ఆ విషయాన్ని అక్కడి యాడ్స్ లో ఎందుకు పేర్కొనలేదు..? ఆరు గ్యారంటీలు, ఇచ్చిన హామీలు ఏవి అమలు చేశారో చెప్పాకే రాహూల్ గాంధీ రాష్ట్రంలో అడుగు పెట్టాలి.దమ్ముంటే ఇప్పుడు రాహూల్ గాంధీ తెలంగాణాలో పాదయాత్ర చేయాలి. లక్షా యాభై వేల కోట్ల మూసీ ప్రాజెక్ట్ ఓ పెద్ద స్కామ్. కాంగ్రెస్ అధినేత్రి అల్లుడికి కట్టబెట్టేందుకు జరుగుతున్న ఓ పెద్ద స్కీమ్. దాన్ని బీజేపీ వ్యతిరేకిస్తోంది. సర్పంచుల సమస్యలకు కారణమే గత బీఆర్ఎస్ ప్రభుత్వం. మళ్లీ బీఆర్ఎస్సే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నామనడం హాస్యాస్పదం. సర్పంచులను మోసం చేయడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ దొందూ దొందే' అని మండిపడ్డారు.

## సిద్దిపేట జిల్లాలో ఆటో బోల్తా.. పది మంది విద్యార్థులకు గాయాలు

**తొలి అక్షరం/సిద్దిపేట :నవంబర్ 05 :** సిద్దిపేట జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఆటో అదుపుతప్పి బోల్తా పడటంతో 10 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. ఈ విషాదకర సంఘటన దుబ్బాక శివారులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విద్యార్థులను తీసుకొని స్కూల్‌కు వెళ్తుండగా దుబ్బాక శివారులోకి ఆటో రాగానే అదుపుతప్పి బోల్తా పడింది. గమనించిన స్థానికులు వెంటనే క్షతగాత్రులను దుబ్బాక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆహారకల్తీని ఉపేక్షించబోం

- ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు
- ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజర్సింహ

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 05 :** ఆహారాన్ని కల్తీ చేసేందుకు ప్రయత్నిస్తే ఎట్టి పరిస్థి తుల్లో వదలబోమని.. కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ హెచ్చరించారు. ఇటీవల ఆహారకల్తీపై వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారిని ఉపేక్షించబోమని మంత్రి హెచ్చరించారు. నగరంలోని వెంగళరావు నగర్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో ఫుడ్ సేఫ్టీ విభాగం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఫుడ్ సేఫ్టీ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.. వ్యాపారం చేసుకునే వారికి ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. వసతి గృహాల్లో పిల్లలకు మంచి భోజనం పెట్టకుండా ఇబ్బంది పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పెరిగిన హోటళ్ల సంఖ్య, జనాభాకు అనుగుణంగా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల సంఖ్యను పెంచనున్నట్టు మంత్రి ప్రకటించారు.ఫుడ్ సేఫ్టీ విభాగం కమిషనర్ ఆర్‌వి కర్ణన్, ఐపీఎం డైరెక్టర్ శివలీల, జీహెచ్ఎంసీ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొంత మంది స్ట్రీట్ ఫుడ్ వెండర్లకు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు అందించారు.

## కుటుంబ సర్వే నుంచి టీచర్లను మినహాయించండి

- విద్యాహక్కుచట్టానికి వ్యతిరేకంగా ప్రభుత్వ నిర్ణయం
- సిఎం రేవంత్‌కు ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 05 :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోయే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నుండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను మినహాయించాలని బిఆర్ఎస్ డిమాండ్ చేసింది.ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు.రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సేవలను వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించడం విద్యాహక్కు చట్టం ఉల్లంఘన కిందకు వస్తుందని అన్నారు. 36,559 ఎస్జీటీలను, 3414 మంది ప్రధానోపాధ్యాయులను ఈ సర్వేలో భాగం చేస్తూ నవంబర్ 1వ తేదీన విద్యాశాఖ విడుదల చేసిన ఉత్తర్వులు నిబంధనలకు విరుద్ధం అన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకే పాఠశాలలు నిర్వహించాలనేది ఈ ఉత్తర్వుల సారాంశంగా కనిపిస్తున్నదని హరీశ్‌రావు పేర్కొన్నారు.మీ పాలన పుణ్యమా అని ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలపై ఉన్న నమ్మకం రోజురోజుకీ దిగజారుతున్నది. మీ నిర్లక్ష్యం, అనాలోచిత నిర్ణయాలు విద్యార్థులు, తల్లిదండ్రులకు తోడు ఉపాధ్యాయులకు శాపాలుగా మారుతున్నాయి. ఇప్పుడు కుటుంబ సర్వే పేరుతో టీచర్లు, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ, విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం, ఉపాధ్యాయులను జనాభా గణన లెక్కలు, ప్రకృతి వైపరీత్యాలలో సహాయ విధులు, పార్లమెంటు, రాష్ట్ర శాసన సభ, స్థానిక ప్రభుత్వాలకు జరిగే ఎన్నికలకు సంబందించిన విధులకు మాత్రమే వినియోగించాలని స్పష్టం చేస్తుంది. ఇవి కాకుండా మరేఇతర పనులకు వినియోగించకూడదని విద్యా హక్కు చట్టం నిర్దేశిస్తురది. ఈ నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం కుల గణన కోసం ఉపాధ్యాయులను వినియోగించుకోవడం విద్యా హక్కు చట్ట ఉల్లంఘన కిందికి వస్తుందని హరీశ్‌రావు తెలిపారు. ప్రభుత్వ బడులలో చదివే పిల్లల తల్లిదండ్రులు అత్యధిక శాతం కూలినాలి చేసుకునే వారే. అకస్మాత్తుగా ఒంటి పూట బడులు నడపడం వలన పిల్లలకే కాకుండా తల్లిదండ్రులకు కూడా ఇబ్బందులు ఉంటాయి. పిల్లల చదువులు కుంటుపడటంతో పాటు వారి భవిష్యత్తుపై ప్రభావం పడుతుంది.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు


● భక్తులకు అన్నప్రసాద వితరణ





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ) నవంబర్ 05:** నాగుల చవితి సందర్భంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలో వెంకటాపురం రోడ్డులో గల నాగేంద్ర స్వామి పుట్ట వద్ద భక్తులు మంగళవారం ఉదయం తెల్లవారుజాము నుండి మొక్కులు చెల్లించుకున్నారు. పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. పుట్ట వద్ద మొక్కులు చెల్లించుకున్న భక్తులకు 9వ వార్డు మున్సిపాలిటీ కౌన్సిలర్ చకిలెల అలివేణి నాగరాజు సాకారం తో చకిలేల మణిరాజ్, ఫణిరాజ్ దంపతులు భక్తులకు అన్న ప్రసాదం అందజేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నాగేంద్ర స్వామికి పూజలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని, సుమారు 500 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సన్మానించిన తాహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ రావు



**తొలి అక్షరం/దంతాలపల్లి, నవంబర్ 5:** దంతాలపల్లి మండలంలోని ఇటీవలే ఎన్నుకోబడిన నూతన ప్రెస్ క్లబ్ కమిటిగా అధ్యక్షులు చిల్ల నిరంజన్, ఉపాధ్యక్షులుగా అనపర్తి వీరన్న,ప్రధాన కార్యదర్శి గా ఉడుగుల ఐలేష్, లను శాలువాతో సన్మానించిన దంతాలపల్లి తహసిల్దార్ చంద్ర రాజేశ్వరరావు,ఆర్ ఐ నజుముద్దీన్,అనంతరం జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సమస్యల గురించి వివరించడం జరిగింది. ఎన్నో సంవత్సరాల నుంచి ఇక్కడ చాలా మంది జర్నలిస్ట్ లు పనిచేస్తున్నరని కనీసం ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, జీతభత్యాలు లేక ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం తమ వంతు కృషి చేయాలని తాసిల్దార్ ని వారు కోరడం జరిగింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**తొలి అక్షరం/దంతాలపల్లి, నవంబర్ 05:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని దంతాలపల్లి, పెద్దాముప్పారం గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంగం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ధాన్యం కొనుగోలు కేంద్రం వానకాలం ఖరీఫ్ 2024-2025 సంవత్సరానికి కొనుగోలు కేంద్రాలను మహబూబాబాద్ జిల్లాకలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ రావు, పిఏసిఎస్ చైర్మన్ సంపేట రాము,ఏ ఓ వాహిని,ఆర్ ఐ నజుముద్దీన్, ఏఈఓ లు దీక్షిత్, శిరీష, తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడి పనిచేసే కార్యకర్తకు సముచిత స్థానంతో పాటు పదవులు వస్తాయి

● రైతు శ్రేయస్సే ధ్యేయం ● వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ను సన్మానించిన తొలి అక్షరం ఉమ్మడి రాష్ట్ర బ్యూరో పస్తం సాంబ
● తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ తిరుపతి రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), నవంబర్5:** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానంతో పాటు పదవులు వెతుక్కుంటూ వస్తాయని తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ తిరుపతి రెడ్డి అన్నారు.తొర్రూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం తొలి అక్షరం తెలుగు దినపత్రిక ఉమ్మడి రాష్ట్ర బ్యూరో పస్తం సాంబ ఆధ్వర్యంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా నియమితులైన తిరుపతి రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ..ప్రతి రైతుకు అండగా ఉంటూ వినియోగదారులకు న్యాయం చేస్తానని అన్నారు. అదేవిధంగా దళారి వ్యవస్థని అరికట్టడానికి కృషి చేస్తానని అన్నారు.రైతు శ్రేయస్సే ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ బేడ(బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం నేషనల్ ఉపాధ్యక్షుడు కిన్నెర చిన్న గురవయ్య,తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్ట్ సిహెచ్ రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వము స్పందించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి

● నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళ పెళ్లి హుస్సేన్





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ) నవంబర్ 05:** సంగారెడ్డి జిల్లా నవంబర్ 05 మంగళవారం జహీరాబాద్ మండలం, బూచనెల్లి గ్రామంలో, 2009వ సంవత్సరంలో, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జైరాబాద్ శాసనసభ్యులు గీతారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఒప్పందం ప్రకారం , ఆటోమొబైల్ ఇండస్ట్రీ కోసం, కొంతమంది రైతులు, వారి వ్యవసాయ భూమిని, ప్రభుత్వానికి, అమ్మకానికి పెడితే, ప్రతి రైతుకు, ఎకరానికి, మూడు లక్షల 50 వేల నగదు, ఇంటికో ఉద్యోగంతో పాటు, కొంత ఇంటి స్థలానికై, భూమిని కేటా ఇస్తామని చెప్పి, మాట తప్పిన ప్రభుత్వాలు, ఈ సమస్యపై, పలుమార్లు ప్రభుత్వాన్ని, హెచ్చరించిన, నిర్లక్ష్యం చేస్తున్న క్రమంలో, బాధితులు, నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా , టీం సభ్యులను,జాతీయ అధ్యక్షులు మంగళ పెళ్లి హుస్సేన్ ఆశ్రయించగా, వారితో కలిసి వివరాలు సేకరించడం జరిగింది, ఆ రైతుల సమస్యల గురించి, ఆ గ్రామంలోని,కమ్యూనిటీ హాల్ నందు, సమావేశం ఇవ్వడం జరిగింది, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది, రాష్ట్ర రెవెన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వారికి న్యాయం చేయాలని కోరారు,ఈ సమావేశంలో పాల్గొన్న రైతులు, జైపాల్, పెంటప్ప, సామిల్ , యోహాన్, వినయ్ కుమార్, సుగుణ, కమలమ్మ, జనార్ధన్ మనమ్మ, గుండప్ప, నేషనల్ హ్యూమన్ రెడ్డి సభ్యులు, జహీరాబాద్ హ్యూమన్ రైట్స్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ నవీన్, రామరాజు,వినయ్, జహీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు కే, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెదముప్పారం గ్రామంలో కార్తీక మహోత్సవాలు

**తొలి అక్షరం/దంతాలపల్లి, నవంబర్ 05:** దంతాలపల్లి మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలోనవంబర్ 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు కార్తీక మాసంలో విశేషంగా శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామికి రుద్రై కాదశినే,పూర్వక చండీ హెూమ పూర్వక సహస్ర దీపోత్సవం పూర్వక కళ్యాణ మహోత్సవంలు పెద్ద ముప్పారం గ్రామంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించుటకు ఈశ్వర ప్రేరణగా దైవజ్ఞులచే నిర్ణయించబడినది. కావున గ్రామస్తులు అందరు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామివారి కరుణకృప కటాక్ష వీణాక్షములకు పాత్రులు కావాల్సిందిగా కోరుచున్నాము కార్యక్రమం వివరములు 27వ తారీకు ద్వాదశి బుధవారం ఉదయం 6 గంటలకు మంగళ వాయిద్యం తో గ్రామంలో దేవాలయంలో తోరణ పాక కట్టుట ఉదయం 9 గంటలకు గ్రామములో సీతాలాంబ బొడ్రాయి అమ్మవారికి ప్రధమ పూజ అమ్మవారికి పసుపు కుంకుమ చీర సమర్పణ ఉదయం 10 గంటలకు విగ్నేశ్వర పూజ పుణ్యాహనం కవాచన దీక్ష ధారణ రక్షాబంధనం పంచగవ్య ప్రాసన మాతృగా పూజ దేవతా ఆహ్వానం పంచాక్షరి గణపతి బాలాపుర శరణం సాయంత్రం 5 గంటలకు మండప ఆరాధనలు అగ్ని మతనం కుండా సంస్కారం కుండా నా దేవాతా వాహన మూలమంత్ర మహోమములు ధ్వజారోహణం రాత్రి 7 గంటలకు నీరాజనా మంత్ర పుష్పములు చతుర్వేద స్వస్తి తీర్థ ప్రసాద వినియోగం



# మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి తరలి రావాలి

● బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ) నవంబర్ 05:** తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి భారీగా తరలిరావాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 7న (గురువారం) జరిగే నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కొండా సురేఖ, ధనసరి సీతక్క, ప్రభుత్వ ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, వరంగల్ ఎంపీ కడియం కావ్య, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, విశిష్ట అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్,వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి,డిసిసి అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి లు హాజరవుతున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా మండలంలోని కంటాయపాలెం,చీకటియపాలెం గ్రామాల్లో రూ.18 కోట్ల నిధులతో బ్రిడ్జిల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి స్థానికులు,రైతులు,పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసి డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకటాచారి,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష,మాజీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి, మహిళ నాయకురాలు వెలుగు మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# చేప పిల్లల పంపిణీ కార్యక్రమం

● ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి
● కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పలయ్య



**తొలి అక్షరం/నర్సింహులపేట నవంబర్ 05:** మండలం లోని పడమటి గూడెం గ్రామంలోని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ముదిరాజ్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామంలోని మంగళవారం గంగాదేవి కుంట ఊరగుంట లో చప పిల్లలు వదిలారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల ఉపలయ్య యాదవ్ ముదిరాజ్ సొసైటీ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం చే నిర్వహించబడిన కార్యక్రమాలను ప్రజలు వినియోగం చేసుకోవాలని బీసీ కుల వృత్తులను గౌరవిస్తున్న ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సామాన్య కుటుంబాలు అభివృద్ధి చెందితేనే దేశాలు అభివృద్ధి కొమ్మలుగా మారుతాయని మధ్యతరగతి పేద వర్గాల పైన ప్రభుత్వాలు దృష్టి సాదించవలసిన అవసరం ఉన్నదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సొసైటీ సభ్యులు యాకయ్య గువ్వ వెంకన్న సంతోష్ నాగరాజు సారయ్య వీరన్న లింగయ్య అశోక్ బాధ నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మై పాషా ప్రతాపరెడ్డి సోమిరెడ్డి మధు నవీన్ రెడ్డి సందీప్ రెడ్డి సతీష్ యాదవ్ నాగరాజు ముదిరాజ్ వెంకన్న గౌడ్ ఉపేందర్ గౌడ్ ప్రభాకర్ సింహాద్రి కమలాకర్ షాజహాన్ సురేష్ రెడ్డి సత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి విజయ పాల్ రెడ్డి పాల్గొన్నారు.

# కురవి మండల కేంద్రంలోని ఎస్సీ గర్ల్స్ హాస్టల్ నూతన భవనాన్ని నిర్మించాలి

● ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు




**తొలి అక్షరం/కురవి, నవంబర్5:** ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ (గర్ల్స్) నూతన భవనాన్ని నిర్మించాలని., కురవి మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్వో సునీల్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ... నేటి విద్యార్థులే రేపటి పౌరులని గొప్పగా చెప్పుకునే ప్రజాప్రతినిధులు.. ఎస్సీ హాస్టల్ గర్ల్స్ విద్యార్థినిలు నివసిస్తున్నటువంటి హాస్టల్ కూలిపోయే పరిస్థితిలో ఉన్నా కూడా పట్టించుకోని ప్రజాప్రతినిధులు,అధికారులు... పదవుల మీద ఉన్న శ్రద్ధ పిల్లల భవిష్యత్తు మీద లేకపోయే ప్రజా ప్రతినిధులకు.. కురవి మండల కేంద్రంలోని ఉన్నటువంటి ఎస్సీ హాస్టల్ గర్ల్స్ అద్దె భవనంలో ఉంటున్నారు ఇప్పుడున్నటువంటి అద్దె భవనం కూడా కూలిపోయే పరిస్థితిలో ఉన్నది మరియు లోపల పెచ్చులూడి పిల్లల మీద పడుతూ ఉన్నది. అద్దె భవనం ఎప్పుడు కూలిపోతాదో అన్న భయభ్రాంతులతో విద్యార్థులు క్షణం క్షణం భయం తో గడుపుతున్నారు మరియు పిల్లలకు కూడా సరైనటువంటి టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. కావున తక్షణమే మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ గర్ల్స్ నూతనంగా నిర్మించాలి. నూతనంగా నిర్మించే అంతవరకు ఇప్పుడున్న అద్దె భవనం కాళీ చేసి. వేరొక నూతన అద్దె భవనానికి షిఫ్ట్ కావాలని కోరారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే రామచంద్రనాయక్, జిల్లా కలెక్టర్ గారు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు... లేనియెడల విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టరేట్ మరియు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్షుడు కొలిపాక వీరేందర్..నాయకులు వైష్ణవి, మానస, పావని, మౌనిక, చందు, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలోధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు, పిఏసిఎస్ సిబ్బందికి సమావేశం


**• సమావేశంలో పాల్గొన్న తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ రావు, వ్యవసాయ అధికారి వాహిని**



**తొలి అక్షరం/దంతాలపల్లి, నవంబర్ 05:** మంగళవారం రోజు దంతాలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల తహసిల్దార్ చంద్ర రాజేశ్వర్ రావు,మండల వ్యవసాయ అధికారి వాహిని ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జి లకు, పిఎసిఎస్ సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా తాసిల్దారు మాట్లాడుతూ నాణ్యత ప్రామాణాలు మరియు మ్యాచర్ సరిపడు వచ్చిన పిదప మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చేలా సెంటర్ ఇన్చార్జిలు బాధ్యత తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి వాహిని మాట్లాడుతూ అరైవల్ రిజిస్టరు, ఎప్పటికప్పుడు రాసి ఆ క్రమంలోనే టోకెన్లను ఇచ్చే విధంగా జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీలత, ఆర్ ఐ నజుముద్దీన్,,పిఎసిఎస్ సీఈవో వెంకన్న , వ్యవసాయ విస్తరణ అధికారులు, దంతాలపల్లి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల సెంటర్ ఇన్చార్జిలు, పాల్గొనడం జరిగింది.

## ఇంటింటి సమగ్రకుటుంబ సర్వేను విజయవంతం చేయండి

**• కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్**



**తొలిఅక్షరం/తిరుమలాయపాలెం, నవంబర్ 5:** ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న సమగ్ర కుటుంబ సర్వేను ప్రజలందరు పాల్గొని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ నెల 6 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో నిర్వహించనున్న ఈ సర్వేకు ప్రజలందరు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా సర్వేకు కావలసిన ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, భూమి పట్టా పాస్ బుక్కులు చూపించి సర్వేకు వచ్చిన ఎన్యుమరేటర్లకు సహకరించాలని కోరారు. అలాగే మీకు తెలిసినవారు, ఇతర గ్రామాలకు వెళ్ళిన వారికి, వలస వెళ్లిన వారికి సమాచారం ఇవ్వవలసిందిగా కోరుచున్నాము. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రణాళిక ప్రకారం చేసే ఈ సర్వేను విజయవంతం చేయాలని కోరారు. ఈ సర్వే వల్ల రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన తో పాటు సమగ్ర సమాచారం ప్రభుత్వం వద్ద ఉంటుందని, ప్రభుత్వం అమలు చేసే పథకాలను అర్హులైన పేదలకు అందించడం, ఉద్యోగాల్లో, ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయోచ్చన్నారు.

## గిరిజనుడు ఇల్లు ధ్వంసం

**• అమ్మిన భూమిని పలమార్లు అమ్మకానికి పెట్టిన భూ యజమాని • గిరిజనుడు ఇంటిపై అర్ధరాత్రి జెసిబితో దాడి • పోలీసులు న్యాయం చేయట్లేదు అంటూ మీడియాను ఆశ్రయించిన బాధితులు**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, నవంబర్ 5:** గిరిజనుడు ఇంటిపై దౌర్జన్యం చేసి తన కష్టార్జితంతో కొనుగోలు చేసిన 120 గజాల భూమిని డ్రా చేయాలనీ కొందరు వ్యక్తులు చూస్తున్నారని తిరుమలయపాలెం మండలం మహమదాపురం గ్రామ శివారు బోళ్ల తండాకు చెందిన ఓడ రవి అన్నారు క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో బోడో రవి మాట్లాడుతూ 2013 వ సంవత్సరంలో గుగులోతు రాంజీ శాఖమూడి మోహన్రావు వద్ద సర్వే నెంబర్ 149 లో 120 గజాల పేర్లు కొనుగోలు చేశాడని అనంతరం గుగులోత్ రాంజీ గారు సువర్ణకు అదే భూమిని 120 గజాల భూమిని విక్రయించాడని అనంతరం గార్ల సువర్ణ దిగజార్ల శ్రీనివాస్ కు అమ్ముకున్నారని 2022 సంవత్సరంలో దిగజార్ల శ్రీనివాస్ వద్ద అదే 160 గజాల భూమిని కొన్నానని ఇప్పుడు మొదటగా శాఖమూడి మోహన్ రావుకి అమ్మిన వ్యక్తులు రాయగిరి జగన్నాథం రాయగిరి సతీష్ లు దొంతబోయిన వెంకన్న లకు విక్రయించినట్లు డాక్యుమెంటల్ సృష్టించి గిరిజనుడు మీదికి దౌర్జన్యంగా రాయగిరి జగన్నాథం రాయగిరి సతీష్ టోతరబోయిన వెంకన్న అతని భార్య సత్యవతి తోపాటు సుమారు 20 మందిపైగా పురమాయించుకొని అర్ధరాత్రి సమయంలో ఎసిబి సహాయంతో తన బతుకు తెరువు కోసం నిర్మించుకున్న రేకుల షెడ్డులు కనికరం లేకుండా పూర్తిగా దోస్తులు చేసి రోడ్డున పడేశారని కోరను జలపించారు అనంతరం వారు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిర పోలీసులు వారు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా బాధితులమైన మమ్ముల్ని బెదిరించారని అన్నారు గతంలో కూడా రాయగిరి జగన్నాథం తన పేరున భూమి ఉన్నదని ఆన్లైన్లో చూపించి మీనా ప్రతి భూమిని పలుమార్లు అమ్మడం అతని అలవాటైపోయిందని ఇప్పుడు అదే విధంగా నేను కొన్న భూమిపై దౌర్జన్యంగా వచ్చి తన రేకుల షెడ్యూల్ కంప్లైంట్ చేశారని విలేకరుల సమావేశంలో వెనక్కి మందు గిరిజనులపై అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ కేసులు చేసిన వారితో నష్టపరిహారం ఇప్పించి న్యాయం చేయాలని బాధితులు పోలీసులను వేడుకుంటున్నారు.

## సుబ్లేడ్ పెట్రోల్ బంక్ వద్ద అదుపుతప్పి ఆటో పల్టీ పలువురికి తీవ్ర గాయాలు

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం నవంబర్ 5:** కూసుమంచి మండలం నరసింహుల గూడెం నుంచి ఆటో మిల్లర్ మరిపెడ బంగ్లాకు స్లాపు పోయటానికి పోతుండగా ప్రమాదం.ఈ ప్రమాదంలో ఏడుగురు సురక్షితంగా బయటపడ్డారునర్సిల్లగూడెం నుంచి మరిపెడ బంగ్లాకు పనికి వెళుతుండగా సుబ్లేడు పెట్రోలు బంకు దగ్గర ప్రమాదంఆటో కి బ్రేకులు పడకపోవడంతో ఒక్కసారిగా బంకు దగ్గర ఉన్నటువంటి అలుగులోకి దూసుకు వెళ్లిన ఆటో మిల్లర్.ఇటీవల కాలంలో భారీగా కురిసిన వర్షానికి పెట్రోల్ బంకు దగ్గర పెద్ద లోయ ఏర్పడింది అయితే ప్రమాదవశాత్తు ఏడుగురు ప్రయాణం చేస్తున్న ఆటో ఒక్కసారిగా నీళ్లలోకి దూసుకు వెళ్ళింది.క్షేమంగా బయటపడిన ఏడుగురు అందులో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు రామప్ప విద్యార్థుల ఎంపిక



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్5:** వరంగల్ జిల్లా హనుమకొండ లోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన 68వ, ఎస్ జి ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో అద్భుతమైన ప్రతిభను కనబరిచిన రామప్ప జూనియర్ కళాశాల కు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని కళాశాల డైరెక్టర్ ఐలి కరుణాకర్ గౌడ్ తెలిపారు. నవంబర్ 3 నుండి 5వ తేదీ వరకు మహబూబ్ నగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులు ఐశ్వర్య, అక్షిత్ విద్యార్థి సంధ్య పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు వివిధ అంశాలలో 34 మంది విద్యార్థులు ఎంపిక అవడం సంతోషంగా ఉందని,ఇంటర్ విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్న ఏకైక కళాశాల అని అన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులు కళాశాల యాజమాన్యానికి మరియు ఫిజికల్ కోచ్ కమల్ ను అభినందించారు.తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వినోద్, వైస్ ప్రిన్సిపల్ తిరుపతి, ఏవో సతీష్,జోనల్ మేనేజర్ పూర్ణచందర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఎస్బిఐ కీలక నిర్ణయం.. కొత్తగా బ్రాంచులు.. పక్కా ప్లాన్‌తో ముందుకు..!

**• తిరుమలాయపాలెం మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన శాఖను మంజూరు • పట్టుదలతో బ్యాంకు పెద్దలను ఒప్పించి సాధించిన మందడి ఇజ్రాయిల్**




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, నవంబర్ 5:** భారత్‌లో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకుగా ఉన్నటువంటి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. కస్టమర్లకు మరింత మెరుగైన సేవలు అందించడం సహా అనుబంధ సంస్థల కార్యకలాపాల్ని మరింత విస్తరించనున్నట్లు ప్రకటించింది. ఈ క్రమంలోనే ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగా మరికొన్ని బ్రాంచ్‌లు తెరవనున్నట్లు వెల్లడించింది. ఇందులో భాగంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన శాఖను మంజూరు చేసింది ప్రస్తుతం చాలా వరకు బ్యాంకింగ్ సేవలు డిజిటల్‌గా లభిస్తున్నాయి. డిజిటల్ బ్యాంకింగ్ సేవల్ని దాదాపు ప్రతి బ్యాంక్ కూడా కస్టమర్లకు అందుబాటులోకి తీసుకొస్తోంది. ఈ క్రమంలో.. వారు ఏం కావాలన్నా.. చేతిలో ఉన్న మొబైల్ ఫోన్ యాప్స్ ద్వారా వారి సేవల్ని పొందుతున్నారు. అత్యవసరమైతే తప్ప బ్యాంకులకు వెళ్లట్లేదు. ఈ క్రమంలోనే దిగ్గజ బ్యాంక్ ఏకంగా మరికొన్ని బ్రాంచుల్ని తెరుస్తామని ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. మంజూరు సహకరించిన స్టేట్ బ్యాంకు వారికి మండల ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.

## పత్తి కొనుగోలు వేగవంతం చేయాలి

**• తెలంగాణ రైతు సంఘం జిల్లా కలెక్టర్‌కి వినతి**


**• తేమ శాతం నిబంధనలు సిసిఐ సడలించి పత్తి కొనుగోలు చేయాలి**

**• తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం నంబర్ 5:** ఖమ్మం జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు వేగవంతం చేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ బృందం మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ కార్యదర్శి బొంతు రాంబాబు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ దృష్టి కి పత్తి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న సమస్యలు వివరించారు. ఖమ్మం జిల్లాలో ప్రధానమైన వాణిజ్య పంట పత్తి ఈ వ్యవసాయ సీజన్లో అధిక వర్షాలు, తెగుళ్లమూలంగా పత్తి దిగుబడి సగానికంటే తగ్గిపోయింది అని అరకొరగా పండిన పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కొనుగోలు జరగటం లేదు సిసిఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన ఇప్పటివరకు కొనుగోలు నామా మాత్రం గా జరుగుతున్న పరిస్థితి ఉందని వివరించారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ పత్తి కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు .జిల్లా అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ జరపాలని కోరారు , సిసిఐ తేమ శాతం నిబంధనలు సడలించి రైతులు దగ్గర పత్తి సంపూర్ణంగా కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఖమ్మం జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ ఏర్పాటు చేసిన 9 కొనుగోలు కేంద్రాలు స్వయంగా పరిశీలించి పత్తి కొనుగోలు వేగవంతం చేయుటకు ఈ రోజు నుండి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, కార్యదర్శి బొంతు రాంబాబు ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్ సహాయ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిది కాళ్లతో వింత మేక పిల్ల జననం..



**తొలి అక్షరం/నర్సంపేట, నవంబర్ 5:** నియోజకవర్గంలోని దుగ్గొండి మండలం గుడ్డెల్గులపల్లి గ్రామానికి చెందిన పోగులు రాజన్న అనే రైతు మేపల పెంపకం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.అయితే అందులో ఒక మేకపిల్ల మంగళవారం 8 కాళ్లు ఒక తలతో ఉన్న వింత మేక పిల్లకి జన్మించింది.వింత ఆకారంతో జన్మించిన మేకపిల్లను ఊర్లో జనం వింత గా చూడడం జరిగిందని.తర్వాత కొంత సమయం బ్రతికి ఆ వింత మేక పిల్ల మరణించినట్లు రైతు పోగుల రాజన్న తెలిపారు.అదేవిధంగా అదే తల్లి మేక మరో పిల్లకు కూడా జన్మనిచ్చింది అని తల్లి మేక,మరియు పిల్ల మేక రెండు ఆరోగ్యంగా ఉందని రైతు తెలిపారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేద్రంలో శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం నాగుల చవితి వేడుకలు ఘనంగా సాగాయి. ఆలయంలో కొలువైన నాగేంద్ర సహిత శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు బివీ యన్ శాస్త్రి ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు సాగాయి. నాగేంద్ర సుబ్రహ్మణ్యస్వామి అభిషేక అర్చనలలో పాల్గొన్న అనంతరం మహిళలు అలయ ప్రాంగణంలో పాము పుట్టల్లో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు.

## వివేకవర్ధినిలో దాశరధి వర్ధంతి వేడుకలు



**తొలి అక్షరము/కేసముద్రం,అక్టోబర్ 5:** కేసముద్రం మండలం లోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో మంగళవారం దాశరధి కృష్ణమాచార్యుల వర్ధంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ దాశరధి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తెలంగాణ గొంతును తన సాహిత్యం ద్వారా వినిపించిన మహాకవి దాశరధి అన్నారు. నిజాం ప్రభువును ఎదిరిస్తూ, తెలంగాణ విముక్తి కోసం అనేక రచనలు చేశాడన్నారు. దాశరధి కృష్ణమాచార్య మన మహబూబాద్ జిల్లా చిన్న గూడూరు గ్రామంలో జన్మించాడన్నారు. గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే చేయడానికీ ఎన్యూమరేటర్లకు శిక్షణ




**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రైతు వేదికలో సమగ్ర కుటుంబ సర్వే చేయడానికి గాను ఎన్యూమరేటర్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందులో ఎన్యూమరేటర్ల గా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ సూపర్వైజర్లు, మండల స్థాయి అధికారులు,ఏఈఈ,ఏపీయమ్,ఏపీఓ, ఏస్ఓ,యమ్ పిఓఓ, యమ్ ఈ,ఓ, యమ్, పీ,డి,ఓ లు,పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

**- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయ్ ఆకస్మిక పర్యటన**




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం నవంబర్ 5:** తిరుమలాయ పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సూచనలు అందించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులు, రికార్డులు నిర్వహణ అంశాలపై ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అలివేలు సూపర్వైజర్ దూప్ సింగ్ పిహెచ్ఎన్ నిర్మల్ జ్యోతి హెల్త్ సూపర్వైజర్లు ప్రేమలతో వినయ్ కుమారి ఏఎన్ఎంలు పాల్గొన్నారు




# కలెక్టర్ తీరును నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన తెలిపిన జర్నలిస్టులు

### 239 జీవో కోర్టు తీర్పును పట్టించుకోని జిల్లా కలెక్టర్





**తొలి అక్షరం/మహబూబాబాద్, నవంబర్ 5:** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ గా విధులలో చేరిన నాటి నుండి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయమని ఎప్పుడు అడిగిన ఇంకో 15 రోజులలో పరిశీలిస్తా,చూస్తా, చేస్తా అని తెలుపుతున్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.15 రోజులు 15 రోజులు అంటూ 15 నెలలు గడుస్తున్న ఇంకా 15 రోజుల్లో పరిశీలిస్తా అంటున్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.సంబంధిత శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి లేఖ అందిన పట్టించుకోని జిల్లా కలెక్టర్.గవర్నర్, ముఖ్యమంత్రి, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి మరియు కమిషనర్,ప్రజా దర్బార్ నుండి మరియు కోర్టును ఆశ్రయించిన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు మంజూరు చేయాలని ఆదేశాలున్న పట్టించుకోని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.వివరాల్లోకి వెళ్తే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వివిధ మీడియా సంస్థలలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వ గుర్తింపు కార్డు గా ప్రభుత్వం అందించే అక్రిడేషన్ కార్డు కోసం ప్రభుత్వం 2022 - 24 సంవత్సర కాలానికి నోటిఫికేషన్ జారీ చేసింది.కానీ అందుకు భిన్నంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు 239 జీవో ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారి లేదా అత్యవసరమైన సమావేశం కూడా నిర్వహించ వచ్చునని జీవోలు ఉంటుంది.కానీ జీవో ని అమలు చేయకుండా కేవలం రెండున్నర సంవత్సరాల కాలవ్యవధిలో రెండు మీటింగ్ లు నిర్వహించి అసలు మీడియాకు సంబంధం లేని వ్యక్తులకు అక్రిడేషన్ కార్డులు కేటాయించడంతో కొంతమంది జర్నలిస్టులు గత కలెక్టర్ కు ఫిర్యాదు చేసినారు.కానీ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి తన ఆమ్యామ్యాలతో అనర్హులకు కేటాయించిన విషయం బయట పడుతుందని మీటింగ్ నిర్వహించకుండా దాటవేత ధోరణితో కొంతకాలం కాలం వెళ్ళదీయగా గతంలోనే సమాచార పౌర సంబంధాల కమిషనర్ కార్యాలయంలో కొంతమంది జర్నలిస్టులు ఫిర్యాదు చేయగా అతనిపై విచారణ చేసి కొంతమేర అవకతవకలు జరిగాయని అధికారిని వేరే జిల్లాకు బదిలీ చేయడం జరిగింది.అనంతరం నూతనంగా వచ్చిన అధికారి సమావేశం నిర్వహిద్దామని ఒక తేదీ ప్రకటించే లోపే జిల్లా కలెక్టర్ కూడా బదిలీ అయ్యారు.అనంతరం నూతన జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిగా రాజేంద్ర ప్రసాద్ బాధ్యతలు స్వీకరించి మీటింగ్ నిర్వహించి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేద్దామనుకుంటే,కమిటీ సభ్యులు రావడంలేదని తెలుసుకొని ఏదో ఒకటి చేద్దాం అనుకునే లోపే ఎన్నికలు కోడ్ రావడంతో మరల గత జర్నలిస్టులలాగా కోర్టు పోతే నా పరిస్థితి ఇబ్బంది పాలు అవుతుందని,నాకు గత అధికారిలాగ, రెండు లక్షల రూపాయలు ఖర్చుతుందని సెలవు పెట్టుకొని వెళ్లిపోయారు.అనంతరం మరలా మహిళా అధికారిని గా ఎన్నికల వరకు విధులు నిర్వహించిన అనంతరనికి కూడా అక్రిడేషన్ కార్డులు మంజూరు కాకపోవడంతో కొంతమంది జర్నలిస్టులు విస్క్ చెంది కోర్టును ఆశ్రయించారు.అనంతరం ఆ అధికారి కోర్టుకు హాజరై నేను అర్హులను పరిశీలించి ఇస్తానని కోర్టుకు తెలిపి ఆ అధికారి వెళ్లి పోవడంతో మరల గతంలో సమాచార పౌర సంబంధాల చేత అధికారి రాజేంద్రప్రసాద్ తిరిగి వీధుల్లో జాయిన్ కావడంతో జర్నలిస్టులు మాత్రం తమ పట్టు విడవకుండా జిల్లా కలెక్టర్ కు మరియు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారికి మా యొక్క వృత్తి సర్వీస్ ను, ప్రభుత్వ పథకాలను నష్ట పోతున్నామని మాకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని కోర్టు ఆర్డర్ కాపీలను జత చేస్తూ జిల్లా కలెక్టర్,మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి,డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామ చంద్రు నాయక్ కు,మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ కు,తెలంగాణ రాష్ట్ర గవర్నర్ భీష్మ దేవ్ గారికి,ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి,ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారికి,ప్రజా దర్బార్ ప్రజా పాలన ఇన్చార్జి చెన్నారెడ్డి గారికి,సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ గారికి పలుమార్లు అక్రిడేషన్ కార్డులు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మంజూరు చేయడం లేదంటూ ఫిర్యాదు చేయడంతో మరల వెంటనే మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు మా ముందే స్వయంగా తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జగన్ ఫోన్ చేసి కోర్టును ఆశ్రయించిన జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయమని తెలిపినప్పటికీ,ఈరోజు వరకు కూడా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో విస్కు చెందిన జర్నలిస్టులు మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ ఎదురుగా,నల్ల బ్యాడ్జీ లు ధరించి,ఫ్లకర్డతో శాంతియుతంగా నిరసన తెలిపిన కోర్టును ఆశ్రయించిన జర్నలిస్టులు.ఈ కార్యక్రమంలో బాల్నే సుమన్,కానుగంటి వీరన్న,గట్టు కిరణ్,తొకల రామ చంద్రు,పి.మహేష్,ఇరుకుళ్ళ శివ రామకృష్ణ,జంగిలి మధు తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు పేకాట రాయుళ్ల అరెస్టు...



**తొలి అక్షరం/నర్సంపేట, నవంబర్ 5:** నర్సంపేట పట్టణంలోని శాంతి నగర్ లో ఓ ఇంట్లో మంగళవారం పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారంతో సిఐ రమణమూర్తి ఆధ్వర్యంలో పేకాట స్థావ రంపై దాడి నిర్వహించి నలుగురిని వ్యక్తులని అదుపులోకి తీసు కున్నారు వారివద్ద నుండి 2850 నగదుతో పాటు పేక ముక్కలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా సిఐ.రమణ మూర్తి మాట్లాడుతూ.. ఈజీ మనీ కి అలవాటు పడితే ప్రశాంతమైన జీవితాన్ని కొలిపోయే ప్రమాదం ఉంటుంది కాబట్టి ఈజీ మనీ అలవాటు మానుకొని కష్టపడి సంతోషంగా జీవించాలని సూచించారు అలాగే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాలు పడితే పాల్పడితే ఎంతటి వ్యక్తులకై నా కఠిన చర్యలు తప్పవని టౌన్ సీఐ రమణమూర్తి హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై రవికుమార్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సిఐ చంద్రమోహన్ , ఎస్సై రాజేష్ రెడ్డి

**తొలి అక్షరం/చెన్నారావుపేట, నవంబర్5:** మండల కేంద్రంలోని ఇటీవల ఏర్పాటు చేసిన రైతు కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చెన్నారావుపేటలోని కోనాపురం, ఉప్పరపల్లి, చెన్నారావుపేట కొను గోలు కేంద్రాలను సీఐ చంద్రమోహన్ మరియు ఎస్సై రాజేష్ రెడ్డి లు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ..రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

## ఎద్దు మృతి

**- అధికారుల నిర్లక్ష్యమం**

**- ఎద్దు విలువ సుమారు 70. వేలు**

**తొలి అక్షరం/నరసింహుల పేట, నవంబర్ 5:** మండలంలోని కొమ్ములవంచ గ్రామానికి చెందిన మైదం వీరయ్య రైతు ఎద్దు సుమారు 60 నుండి 70 వేల రూపాయలు గల ఎద్దు అకస్మాత్తు మరణించడం జరిగింది దీనిని పశువుల నియమించిన 1961 గవర్నమెంట్ అంబులెన్స్ ఉదయం 6 గంటలకుఫోన్ చేస్తే రైతు దగ్గరికి 12 గంటల 50 నిమిషాలకు అంబులెన్స్ వచ్చినది మేము అధికారుల్ని అడగగా డోర్నకల్ నియోజకవర్గానికి ఒకటే ఉన్నది అని అన్నారు మేము అందుకు రాలేకపోయాము అని అన్నారుదీనిని ప్రభుత్వముదృష్టి పెట్టుకొని మండలానికి ఒకటి రెండు అంబులెన్స్ పెట్టాలని కొమ్ములవంచ రైతులు ప్రభుత్వాన్ని కోరుచున్నాను. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మండల కేంద్రంలో ఒక అంబులెన్స్ ను నియమించాలని మండల ప్రజలు పలు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు రైతుకు నష్టపరిహారం ఇవ్వాలని అధికారులు ఆయన ఆదుకోవాలని ఆయన కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతర్యాయం

**తొలి అక్షరం/పాపన్నపేట, నవంబర్ 05:** పాపన్నపేట మండల పరిధిలోని నార్సింగిలో ఉన్న 33 కేవీ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా మండల పరిధిలోని గాజులగూడెం, కొడపాక, అచ్చనపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ట్రాన్స్కో ఏఈ నర్సింలు పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇట్టి విషయంలో విద్యుత్తు వినియోగదారులు తమకు సహకరించాలని ఆయన కోరారు.

## రాహుల్ గాంధీ సభకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**తొలి అక్షరం/పాపన్నపేట, నవంబర్ 05:** పాపన్నపేట మండలం నుండి రాహుల్ గాంధీ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ కి మంగళవారం తరలి వెళ్లారు.అగ్రనేతకు హస్తం శ్రేణులు స్వాగతంపలికారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు లింగంపేట నరేందర్ గౌడ్,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు ముశెట్టి కిష్టయ్య, బాబర్ పటేల్,ప్రవీణ్ గౌడ్,టప్పా రాములు తదితరులు ఉన్నారు.



## నిరుపేద కుటుంబానికి తోటి కాలని వాసులు ఆర్థిక సాయం అందజేత...



**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్ 5:** నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామాల్లో నిరుపేద కుటుంబానికితోటి కాలనీవాసులు ఆర్థిక సాయం అందజేసి తమ దాతృత్వం చాటుకున్నారు. శ్రీరామగిరి గ్రామమునకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన అండం యాకమ్మ కుమారుడు అండం సమ్మయ్య (38)గత కొన్నిరోజులు గా అనారోగ్యం తో భాధపడుతూ ఇటీవలి మరణించడం జరిగింది.ఈవిషయం తెలుసుకున్న కాలని వాసులు ఆ నిరుపేద కుటుంబం దిన స్థితికి చలించి పోయి తమకుతోచినంత విరాళాలు సేకరించి చనిపోయిన సమ్మయ్య కుటుంబానికి తమ వంతు ఆర్థిక సహాయం అందజేసి తమ దాతృత్వంను చాటుకున్నారు.అనంతరం కుటుంబాకి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలని వాసులు బూర్గుల మోష,పగిడిపల్లి రాములు,చంద కృష్ణ,మద్దెల (చికెన్) రమేష్,జంజీరాల భీములు,రమేష్, దాసరి వెంకటమల్లు,కాలని వాసులు రేసు వెంకన్న,గొల్లపల్లి నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఒంటి పూట బడులు మొదలు

**తొలి అక్షరం/నరసింహుల పేట, నవంబర్ 5:** ప్రభుత్వం చేయనున్న కులగణన సర్వేలో ప్రభుత్వ ప్రాథమిక స్కూళ్ల టీచర్లను వినియోగించుకోనుంది. ఈ నేపథ్యంలోనే ప్రైమరీ స్కూల్స్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పని చేస్తాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూళ్లకు ఇది వర్తిస్తుందని తెలిపింది. ఆయా స్కూళ్ల టీచర్లు మూడు వారాలపాటు కుల గణనలో పాల్గొంటారని, కాబట్టి ప్రాథమిక పాఠశాలలు మధ్యాహ్నం వరకే పనిచేస్తాయని పేర్కొంది. ప్రాథమిక పాఠశాలలు ఒంటి గంట వరకు పనిచేసిన షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టాల్సిందేనని ఆదేశించింది. సర్వే పూర్తయ్యే వరకు ఈ ఒంటిపూట బడులు కొనసాగనున్నాయి. ఈ సర్వేను ఈ నెల 30 వరకు పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 36,559 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు, 3,414 మంది ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సేవలను కుల గణనకు వినియోగించుకుంటున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.లి అయితే ఈ ఒంటిపూట బడులు కేవలం ప్రైమరీ పాఠశాలలకే వర్తించనుందని, హైస్కూళ్లు మాత్రం యథావిధిగా కొనసాగుతాయని ప్రభుత్వం పేర్కొంది.



## ఘనంగా నాగుల చవితి వేడుకలు

**● భారీ ఎత్తున మహిళలు పూజలు**



**తొలి అక్షరం/నరసింహుల పేట, నవంబర్ 05:** మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాలలో పలు ఆలయాలలో మహిళలు నాగుల చవితి ఘనంగా వేడుకలు నిర్వహించారు మండల కేంద్రంలో తిరుపతమ్మ గుడి. ఆలయంలో మంగళవారం ఘనంగా నాగుల చవితి నిర్వహించారు అనంతరం శివాలయం అర్చకులు దేవేందర్ శర్మ. తిరుపతమ్మ గుడి ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ మహేష్ శర్మ మాట్లాడుతూ నాగుల చవితి అంటే నాగదేవతలను ఆరాధించే పండుగ. కార్తీక మాసంలో దీపావళి అమావాస్య తర్వాత నాలుగవ రోజు అంటే చతుర్థినాడు నాగుల చవితిని జరుపుకుంటారు హిందువులు. కార్తీక మాసంలో ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో నాగుల చవితి ప్రధాన పండుగ. అలాగే కొన్ని ప్రాంతాల్లో శ్రావణమాసంలో కూడా ఈ పండుగను జరుపుకుంటారు. నాగేంద్ర స్వామిదేవాలయం, అయ్యప్ప నగర్‌లోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాల్లో భక్తులు పోటెత్తారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం నాగుల విగ్రహాలకు ఆవుపాలతో అభిషేకాలు చేస్తున్నారు. నాగుల చవితి సందర్భంగా దేవాలయాల మహిళలు ఆలయాలకు చేరుకుని పుట్టలో పాలు పోస్తుంటారు. **నాగుల చవితి విశిష్టత......** నాగుల చవితి రోజు పాలు పోస్తారు. నాగుల చవితి సందర్భంగా మహిళలు ఉపవాసం ఉండి నాగపూజను చేస్తారు. అలాగే ఆలయాల్లోని పుట్ట వద్దకు పాలు పోసి, నైవేద్యం సమర్పిస్తారు. తమ సంతానాన్ని క్షేమంగా ఉండాలని మహిళలు నాగపూజను ఆచరిస్తారు. పాలు, కుంకుడు, పసుపు, విభూతి, బెల్లం, నల్ల నువ్వుల మిశ్రమంతో చేసిన తీపి పదార్థాలతో పాలు బెల్లం, తెల్ల నువ్వు లు, ఉడకబెట్టని మిశ్రమంతో తయారు చేసి పుట్టల వద్ద నైవేద్యంగా ఉంచుతారు. అలాగే కొంతమంది గుడ్లను కూడా పుట్ట వద్ద ఉంచుతారు. నాగదేవత పుట్టపై పసుపు, కుంకుమ్మ వేసి పూలు పెడతారు. దీపం వెలిగించి తమతో తెచ్చుకున్న నైవేద్యాన్ని పుట్ట వద్ద ఉంచుతారు. పూజ అనంతరం కొంచెం పుట్ట మన్ను ను తీసుకుని వెళ్తారు మహిళలు. నాగుల చవితి, నాగుల పంచమి రోజు నాగేంద్రుడిని ఆరాధిస్తే సకల రోగాలు తొలగిపోయి ఆరోగ్యంవంతులం అవుతారమని భక్తుల విశ్వాసం.



# జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవ ఎన్నిక





**తొలి అక్షరం/మహబూబాబాద్, నవంబర్ 5:** ఉద్యోగులందరూ ఐకమత్యంగా ఉన్నప్పుడే ఉద్యోగుల సమస్యల గురించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యలు సాధించుకోవచ్చునని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీ ఏలూరు శ్రీనివాసరావు అన్నారు.తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం మహబూబాబాద్ జిల్లా శాఖ కార్యవర్గం ఎన్నికలు డిఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ నందు జరిగిన అనంతరం సమావేశంలో మాట్లాడుతూ 33 జిల్లాలలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో సామరస్య పూర్వకంగా ఉద్యోగులు ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరినీ అభినందించారు.ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి మార్చి నెల వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనందున మార్చి నెల వరకు ఉద్యోగులు ప్రభుత్వ పరిస్థితిని అర్థం చేసుకోవాలని తెలపడంతో ఉద్యోగుల సమస్యలపై మార్చి నెల వరకు వేచి చూడాల్సి వచ్చిందని తెలిపారు.ఉద్యోగుల సమస్యల పైన రాజీలేని పోరాటం చేసేందుకు వేనకంజ వేసేది లేదన్నారు.కార్యవర్గ ఎన్నికలలో జిల్లా అధ్యక్షునిగా మహ్మద్ రఫీక్,కార్యదర్శిగా కొప్పు ప్రసాద్,అసోసియేట్ ప్రెసిడెంట్ గా వేల్పుల శ్రీనివాస్,కోశాధికారిగా రాజశేఖర్,ఉపాధ్యక్షులుగా డాక్టర్ జగదీశ్వర్ వేముల సురేష్ కృష్ణవేణి జాయింట్ సెక్రటరీగా సదానందం తిరుపతిరెడ్డి డాక్టర్ ప్రియదర్శిని ఆర్గనైజింగ్ సెక్రటరీగా సోములాల్,పబ్లిసిటీ సెక్రటరీగా రాజేంద్రప్రసాద్,ఆఫీస్ సెక్రటరీగా గణేష్,కల్చరల్ సెక్రటరీగా సంజీవ,స్పోర్ట్స్ అండ్ గేమ్ సెక్రటరీగా మున్వర్ బేగ్,ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు గా వీరన్న,శ్రీనివాస్,అప్సర్ భాష, జ్యోత్స్న ఎన్నిక కాబడ్డారు. రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ శ్యామ్,కోశాధికారి ఉపేందర్ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ పరమేశ్వర్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్ మోహన్ రావు,హనుమకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్, ఎన్నికల అధికారులు వేలాద్రి రాకేష్ రెడ్డి,కిరణ్ మహబూబాబాద్ తహశీల్దార్ భగవాన్ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారి రాజేంద్రప్రసాద్,మహబూబాబాద్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు శ్రీనివాస్,రాష్ట్ర ఈసీ మేంబర్ చారి,కృష్ణార్జునరావ్ లవరము, ఎల్లయ్య,రవీందర్రావు ఇతర శాఖల గెజిటెడ్ అధికారులు,మహమ్మద్ రఫీ మహబూబాబాద్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి: ఎస్ఐ సురేష్





**తొలి అక్షరం/నర్సింహులపేట, నవంబర్ 5:** క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని స్థానిక ఎస్ ఐ మాలోతు సురేష్ అన్నారు. మంగళవారం మండలంలో శ్రీ గరుడ బ్యాట్మెంటన్ అసోసియేషన్ వారు ఏర్పాటుచేసిన నూతన బ్యాట్మెంటన్ కోర్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీర దారుద్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటమిలోని పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధాన ముఖ్యమని ఈ సందర్భంగా క్రీడాకాలకు తెలియజేశారు. క్రీడాకారుల క్రీడలను వెలికి తీయడానికి ఇంత మంచి బ్యాట్మెంటన్ కోర్టును ఏర్పాటు చేసినందుకు గరుడ అసోసియేన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది , గరుడ అసోసియేషన్ అధ్యక్షులు కిషోర్ కుమార్ , అసోసియేషన్ సభ్యులు వీరేష్, దస్రు నాయక్, వెంకట్ రెడ్డి, సుమన్, సంతోష్, ప్రేమ్ కుమార్, వీరేందర్, కిరణ్ కుమార్,విష్ణు,గణేష్, ప్రశాంత్ తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

# జ్యోతిబా పూలే పాఠశాలలో విద్యార్థి మృతి

**- పాఠశాల ఎదుట బంధువుల ఆందోళన**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్5:** నిర్మల్ జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపూలే పాఠశాలలో విద్యార్థి మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది.పాఠశాల సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థి ఫయాజ్ హుస్సేన్ ప్రతిరోజు లాగానే బేస్ బాల్ ఆడుతూ ఫిట్స్ తో అస్వస్థతకు గురయ్యాడన్నారు.వెంటనే అప్రమత్తమయిన పాఠశాల సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అప్పటికే పరిస్థితి విషమించడంతో విద్యార్థి మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతికి గల పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. **బంధువుల ఆందోళన:** జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందున్న జాతీయ రహదారిపై మృతుని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు.జ్యోతిబాపూలే పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ఫయాజ్ మృతికి పాఠశాల సిబ్బంది కారణమని ఆరోపిస్తూ జాతీయ రహదారిపై బైఠాయించారు. పాఠశాల సిబ్బందికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కలెక్టర్, పాఠశాల సిబ్బంది వచ్చి సమాధానం చెప్పే వరకు కదిలేది లేదని బైఠాయించారు. దీంతో జాతీయ రహదారిపై ఇరువైపులా వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు ట్రాఫిక్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. అనంతరం ఆర్డీఓ రత్న కళ్యాణి, డిఇఓ రవీందర్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.**మృతుని కుటుంబానికి న్యాయం చేయండి:శ్రీహరి రావు...** విషయం తెలుసుకున్న డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు కలెక్టర్‌కు ఫోన్ లో సంప్రదించారు. బాధితునికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు.**విద్యార్థి మృతి ఘటనలో నలుగురు ఉద్యోగుల సస్పెన్షన్:**ఇదిలా ఉండగా ఈ ఘటనలో నలుగురు అధికారులను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఘటనకు సంబంధించి ఆర్డీఓ రత్న కళ్యాణి ఆధ్వర్యంలో విచారణ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.విచారణ కమిటీ నివేదిక ఆధారంగా విధుల్లో నిర్లక్ష్యం వహించిన పాఠశాల ప్రిన్సిపల్ ఎం.సంతోష్, ఉపాధ్యాయుడు టి.రమేష్, పీఈటీ పెంటన్న, హెల్త్ సూపర్వైజర్ సుజాత లను విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.





# డీఎస్పీ ఉద్యోగానికి రాజీనామా చేసిన మధనం గంగాధర్

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా భారీలోకి**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్5:** బేడ బుడగ జంగం సమాజానికి సేవలు చేసేందుకు తన ఉద్యోగం అడ్డు వస్తుందని బేడ బుడగ జంగం కులానికి సమాజం పట్ల సరైన నాయకత్వం లేకపోవడం వల్ల తాను ఎంతో కలత చెంది ఇక పూర్తిస్థాయి కుల సేవకు,సమాజ సేవకు తన వంతు సేవలు అందించాలని డీఎస్పీ ఉద్యోగాన్ని తృణప్రాయంగా వదిలేశారు. అంధకారంలో ఉన్న బేడ బుడగ జంగం సమాజానికి జ్ఞానవంతమైన సమాజం వైపు అడుగులు వేపించే ఆలోచన విధానంతో తన డిఎస్పి ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తిస్థాయి కుల సేవకు రావడం ఎంతో సాహసోపేతమైన నిర్ణయం.ఈ నిర్ణయాన్ని గౌరవిస్తూ ప్రస్తుత తరుణంలో మధనం గంగాధర్ కి తెలంగాణ రాష్ట్ర బేడ బుడగ జంగం యూత్ అసోసియేషన్ తరపున పూర్తిస్థాయి మద్దతు తెలియజేస్తూ రాబోయే తరాలకు మార్గదర్శకంగా నాయకత్వాన్ని తయారు చేసే విషయంలో మదనం గంగాధర్ వెంట సైన్యంలా పని చేస్తామని తన ఆలోచనలను,తన లక్ష్యాలను అధిరోహించే క్రమంలో తన వెన్నంటూ ఉంటామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్యాణం శరత్ చంద్ర తొలి అక్షరం తెలుగు దినపత్రిక ద్వారా తన అభిప్రాయాన్ని తెలియజేశారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా భారీలోకి మధనం గంగాధర్



నేషనల్ బేడ(బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు



డిఎస్పీ మధనం గంగాధర్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్5:** బేడ బుడగ జంగం సమాజానికి సేవలు చేసేందుకు తన ఉద్యోగం అడ్డు వస్తుందని ఇక పూర్తిస్థాయి కుల సేవకు,సమాజ సేవకు తన వంతు సేవలు అందించాలని డీఎస్పీ ఉద్యోగాన్ని తృణప్రాయంగా వదిలేశారు.తన డిఎస్పి ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తిస్థాయి కుల సేవకు రావడం ఎంతో సాహసోపేతమైన నిర్ణయం.ఇలాంటి వ్యక్తికి యావత్ బేడ బుడగ జంగం కులస్తులు,ప్రజలు మద్దతుగా నిలవాలని నేషనల్ బేడ(బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు పిలుపునిచ్చారు.అదేవిధంగా నేషనల్ బేడ(బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం కమిటీ సభ్యుల సహాయ సహకారాలు డిఎస్పీ మధనం గంగాధర్ కి ఎప్పటికీ ఉంటాయని పేర్కొన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిచి తిరుతారని ఎన్ బీబీజేర్పీస్ వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు ధీమా వ్యక్తం చేశారు.

# ఉద్యోగులందరూ ఐకమత్యముగా ఉన్నప్పుడే సమస్యలు సాధించుకోవచ్చు

- మహబూబాబాద్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు మహమ్మద్ రఫీ ఏకగ్రీవ ఎన్నిక
- తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్5:** ఉద్యోగులందరూ ఐకమత్యముగా ఉన్నప్పుడే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యలు సాధించుకోవచ్చని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం మహబూబాబాద్ జిల్లా శాఖ కార్యవర్గము ఎన్నికలు డి ఆర్ఎస్ కన్వెన్షన్ హాల్ నందు జరిగిన అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... 33 జిల్లాలలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో సామరస్య పూర్వకంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరినీ అభినందించారు.ముఖ్యమంత్రి తో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి మార్చి నెల వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనందున మార్చి నెల వరకు ఉద్యోగులు అర్థం చేసుకోవాలని అడగడం వలన ఉద్యోగుల సమస్యలపై మార్చి నెల వరకు వేచి చూడాల్సి వచ్చిందని ఆయన తెలిపారు.ఉద్యోగుల సమస్యల పైన రాజీలేని పోరాటం చేసేందుకు వేనకంజ వేసేది లేదని ఆయన పేర్కొన్నారు.జరిగిన కార్యవర్గ ఎన్నికలలో జిల్లా అధ్యక్షునిగా మహ్మద్ రఫీక్, కార్యదర్శిగా కొప్పు ప్రసాద్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా వేల్పుల శ్రీనివాస్, కోశాధికారిగా రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ జగదీశ్వర్, వేముల సురేష్, కృష్ణవేణి,జాయింట్ సెక్రటరీగా సదానందం, తిరుపతిరెడ్డి,డాక్టర్ ప్రియదర్శిని,ఆర్గనైజింగ్ సెక్రటరీగా సోములాల్,పబ్లిసిటీ సెక్రటరీగా రాజేంద్రప్రసాద్,ఆఫీస్ సెక్రటరీగా గణేష్,కల్చరల్ సెక్రటరీగా సంజీవ,స్పోర్ట్స్ అండ్ గేమ్ సెక్రటరీగా మున్వర్ బేగ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా వీరన్న,శ్రీనివాస్, అప్సర్,భాష, జ్యోత్స్న లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ శ్యామ్, కోశాధికారి ఉపేందర్ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ పరమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్ మోహన్ రావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్, ఎన్నికల అధికారులు వేలాద్రి రాకేష్ రెడ్డి, కిరణ్ మహబూబాద్ ఎమ్మార్వో భగవాన్ రెడ్డి డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్ మహబూబాబాద్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర ఈసీ మేంబర్ చారి, కృష్ణార్జునరావ్ లవరము, ఎల్లయ్య, రవీందర్రావువివిధ శాఖల గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు